# తోడూ - నీడా

ఇల్లురాగానె స్కూటర్ ఆపింది ఆశారాణి. తాను ముందు దిగి స్టాండువేసింది. సీటుకుముందు హాండిల్ పట్టుకుని నిలబడి ఉన్న పాపవైపు చూసింది.

నుదుటిమీద కదలుతున్న నల్లటి ముంగురులలో, ఎర్రని బుగ్గలలో ఆ పాప బంగారు బొమ్మలా కనబడింది. ఆ చిన్నారి తన కూతురు అనుకోగానె ఆశారాణి మనస్సు ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయింది కళ్ళలో ముత్యాలంత లేసి కన్నీళ్ళ బొట్లు నిలిచాయి. వాటిని తుడుచుకోకుండానె రెప్పలు అప్ప ళించింది.

"రామ్మా! ఇదే మనిల్లు" రెండుచేతులు చూపింది ఆ తల్లి.

"ఏలుతున్నావా? ఏలవకు" ఆతల్లికి తాను తల్లై ఓదా ర్చింది ఆ బిడ్డ. ఆవెచ్చని ఓదార్పుకోసమే ఇన్నాళ్ళు ఎదురు చూసింది ఆశారాణి.

"ఇంక ఏడవనమ్మా! నువ్వు వచ్చేసావుగా" అంటూ చెక్కిళవరకు వచ్చిన ఆ కన్నీటిని తుడుచుకుంది ఆశారాణి.

రెండు చేతులు చాపిన ఆ బిడ్డను ఎత్తుకుని గుండెలకు హత్తుకుంది. ఇద్దరిమమతలుపొంగి కలిసి ప్రవహించాయి.

''ఇంట్లోకి వెడదామా''

"ఓ" అంది ఆపిల్ల.

ఇరుగుపొరుగులంతా తన ఆశాజ్యోతిని చూస్తున్నారోలేదో నని అటుఇటు చూసింది ఆశారాణి. అటుపక్కావిడ, ఇటుపక్కావిడ ఎదురింటావిడ అందరు వీధుల్లో నిలబడి ఉన్నారు. అందరి చూపులు తమమీదే ఉన్నాయి. ఇన్నాళ్ళు సమాజంలో నేను ఎవరో తెలియక బ్రతికాను. ఈనాటి నుంచి తెలిసి బ్రతుకుతాను. అనుకుంది మనస్సులో, ఏదో తెలియని కొత్త ఉత్సాహం ఆమెలో ప్రవేశించింది. అందరివైపు గర్వంగా చూస్తూ మెట్లు ఎక్కింది!

తలుపుతాళం తీసుకుని ఇంట్లో అడుగు పెట్టింది.

ఒక పడకగది, ఒక డ్రాయింగ్‌రూమ్, డైనింగుహాలు, వంటిల్లు మాత్రమే ఉన్నాయి ఆ ఇంటికి. చిన్న సంసారానికి సరిపడిన ఇల్లు అది. అయినా ఆరోజు ఆశారాణి కంటికి పెద్ద భవనంలా కనబడింది.

"ఈ ఇల్లంతామనదే? నీకునచ్చిందా" 5 సం॥ కూతుర్ని అడిగింది. చక్రాలవంటి కళ్ళు తిప్పుతూ అటు ఇటు చూసింది ఆ పాప.

"చాలా బాగుంది" అంది పెద్ద ఆరిందాలా.

"నా తల్లే నీకు నచ్చిందా! నాకు అదే కావాలమ్మా" ఆ పిల్ల బుగ్గలను ముద్దులతో ముంచెత్తింది.

జ్ఞానం వచ్చిన తరువాత ఆ అనుభవం అలవాటులేని ఆ పిల్ల రెండు చేతులలోను బుగ్గల్ని తుడుచుకుంది.

ఆ చిన్నారి చేష్టలు అమాత్య హృదయంలో కొత్త మురి పాలు కలిగిస్తున్నాయి.

అలా ఎత్తుకునే తన గదిలోకి తీసుకువెళ్ళి తన మంచం మీద కూర్చోపెట్టింది.

కాస్త బెరుకుగా చూసింది ఆ పిల్ల.

అలమారులో కొని పెట్టిన బొమ్మలు తీసి ఆ పిల్ల ముందు పెట్టింది. ఆక్షణంలో ఆ పిల్లలో కలిగిన సంతోషం ముఖంలో కొట్టవచ్చినట్లు కనబడింది. కళ్ళు మరింత వెడల్పుచేసి ఒక్కొక్క బొమ్మే చేత్తో తీసి చూస్తోంది.

ఒక బొమ్మతీసి కీ ఇచ్చి నేలమీద వదిలింది ఆశారాణి. రెండు చేతులతో డప్పులు డమడమ కొట్టింది ఆ బొమ్మ.

రెండు చేతులు కొడుతూ మంచంమీద నిలబడి గంతు లేసింది ఆ పిల్ల.

"ఇదిగో ఇటు చూడాలి" అంటు మరో బొమ్మకు కీ ఇచ్చి వదిలింది. స్కూటర్‌మీద పాప గిరిగిర తిరుగుతోంది.

"మన కూతరులాగె ఉంది ఆపాప ఎలాతిరుగుతోందో"

పకపకనవ్వింది ఆపిల్ల. ఆ నవ్వుకు మంచి ముత్యాలు తనఒడిలో రాలినంత సంబరపడింది ఆశారాణి. తర్వాత

అలమారులో ఉన్న బిస్కట్టు పాకెట్టు తీసింది.

"బిస్కట్టు తింటావా"

"ఇప్పుడొద్దు అన్నం తినే గంట అయిందిగా" అంది వీధి వైపుచూస్తూ. "నీకెలాతెలుసమ్మా" అదిగో చీకటిఅయిందిగాఅంది

కిటికీలోంచిచూసి.అంత క్రమశిక్షణతో పెంచిన ఆశ్రమాన్ని మనస్సు లోనె అభినందించింది.

ఆ చిన్నారి ముఖాన్ని రెండు చేతులతోను పొదివి పట్టుకుంది.

"బబ్బపోచుకుంటావా" కూతుర్ని ముద్దు చెయ్యడానికి ఆ తల్లికీ ముద్దుముద్దు మాటలొస్తున్నాయి.

సమాధానంగా తలాడించింది.

దారిలో స్కూటర్ ఆపి కొన్న బూట్లు, మేజోల్లు విప్పింది. ఆ గౌను విప్పింది. బాతురూములోకి తీసుఎళ్ళి వేడినీళ్ళ స్నానం చేయించింది. ఒళ్ళురుద్దుతుంటె ఒళ్ళుతుడుస్తుంటె, పౌడరు రాస్తుంటె ఎదో తెలియని అనుభూతి కలిగింది ఆశారాణిలో. నైట్ గౌను తొడిగి డైనింగ్ హాల్లోకి తీసుకువచ్చింది. అన్నం కలిపి ఆరు బయట తిప్పుతూ ముద్దలు నోట్లో పెడుతోంది.

అప్పుడే చంద్రోదయమైంది. ఆకాశంలో చంద్రుడు నవ్వుతూ పలకరించినట్లయింది. "చందమామరావే జాబిల్లిరావే" పాట అనుకోకుండా నోటికి వచ్చింది ఆశారాణికి.

దాహమేసిన ఆపిల్ల నీళ్ళగ్లాసు అందుకుని తాగబోయింది.

"బబ్బతాగుతావా? నీకు ఏదైన కావలసివస్తే మీ అమ్మను ఉన్నానుగా! నన్ను అడగాలి తెలిసిందా"

"సరేనమ్మా!" అనుకోకుండా నోటికివచ్చాయి ఆ పాపకు, ఆ పిలుపుకి ఆతల్లి శరీరం గగుర్పొడిచింది.

"ఎవరు చెప్పారమ్మా! నీకు నేను అమ్మనని"

"ఆయా చెప్పింది"

"అవునమ్మా! నేను మీ అమ్మనే నువ్వు అలాగెపిలవాలి తెలిసిందా" ఆ పిల్లను నుదిటిమీద చుంబించింది.

ఈసారి ఆపిల్ల నుదురు చేతులతోతుడుచుకోలేదు.

అన్నం తినడం పూర్తి కాకుండానె, ఆచిన్నారి కళ్ళు మూతలుపడున్నాయి. ఎలాగొఅలాగా తినిపించింది. మూతి కడిగి మంచంమీదపడుకో బెట్టింది.

ఆ చిన్నారికి అవన్నీ కొత్తఅనుభవాలు. ఆతల్లికి అవన్నీ తీరని సరదాలు. ఆ సరదాలన్నీ ఒక్కసారి తీరే సమయం వచ్చే టప్పటికి ఆ సంతోషం దాచుకోలేకపోతోంది. నిద్రపోతున్న ఆపిల్లను అలాగెచూస్తూ కూర్చుంది.

అంతలో వీధి తలుపు చప్పుడయింది.

వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా స్నేహితురాలు సుప్రియ నిలబడింది.

"రా ప్రియా! నీకు నాకూతుర్ని చూపిస్తాను" ఆమె చెయ్యి పట్టుకుని గదిలోకి లాక్కుపోయింది.

ఆమెకు మతి స్తిమితం తప్పిందనుకున్న సుప్రియ మంచం మీద పడుకున్న పాపను చూసి ఆశ్చర్యపోయింది.

"నువ్వు వస్తావని తెలీదు లేకపోతే స్వీట్సు దాచి ఉంచే దాన్ని అయినా చూస్తానుండు."

అలమారు తెరిచి చూసింది ఆశారాణి. ఇందాక అనాథ శరణాలయంలో పిల్లలందరికి పంచిపెట్టిన స్వీట్లు రెండు డబ్బాలో మిగిలి ఉన్నాయి.

వాటిని తీసి ప్రియ నోట్లోకుక్కింది.

కాస్తమింగి ఊపిరి సలుపుకుంది సుప్రియ.

"ఆశా! ఈ పిల్ల " సుప్రియ మాటలు పూర్తికాలేదు.

"ఈ పిల్ల నాకూతురు."

ప్రియ మరింత ఆశ్చర్యపోయింది.

"ఆశా! ఏమిటిదంతా నాకు మతిపోతుంది, మీ ఆయనేడే ఇంత పెద్దపిల్ల నీకూతురేమిటే."

"ప్రియా! ఇన్నాళ్ళు నీతో సరదాగా గడిపిన ఆశ జీవితం నీకు తెలియదు.

మనస్సులో హాలాహలం దాచుకొని నీతో నవ్వింది. సంసారం బయట పెట్టుకోవడం ఇష్టం లేక అన్నీ ఈ కడుపులో దాచుకుంది. ఇంక భరించలేక పోయింది. ప్రియా! రెండుచేతులతో మొహం కప్పుకొని వెక్కివెక్కి ఏడ్చింది ఆశారాణి.

"ఆశా! నిన్నిలా చూడలేను. ఏడవకు. నిన్నేమీ అడగనులే. ఇల్లు కావాలంటే చూపించాను. నువ్వు, మీ ఆయన ఉంటారనుకున్నాను. అంతే" ప్రియ పమిట కొంగుతో ఆశారాణి కళ్ళు తుడిచింది.

"ఈరోజు నువ్వు అడక్కపోయిన చెబుతాను ప్రియా. పగిలిన కుండ ముక్కలవ్వకుండా ఎన్నాళ్ళు ఉంటుంది. మా సంసారం కూడా అంతే".

"నేను ప్రవేటు కంపెనీలో పనిచేస్తూండేదాన్ని. నేను అందగత్తెనో కాదో నాకు తెలియదు. అందరూ మాత్రం అనేవారు

రోజు నావెంట పడేవాడు ఒకవ్యక్తి. అతని పేరు రాజేష్, ఎన్నో సార్లు తిట్టాను. కాని అతను మానలేదు. సినీమాకు రమ్మనేవాడు తనతో పార్కుకు రమ్మనేవాడు. నేను అంగీకరించలేదు. చివరకు "నువ్వు లేకపోతే బ్రతకలేను" అంటూ వెంటపడ్డాడు. పెళ్ళి చేసుకుంటానన్నాడు. నాకుతెలియకుండానే నామనస్సు అతనిమీద పడింది. నేను మా తల్లి తండ్రులతో చెప్పాను. మా వాళ్ళు అతని తల్లి తండ్రులతో మాట్లాడారు. అసలు నాకు అప్పుడే పెళ్ళి చేసు కోవాలని లేదు. నా సంపాదనతోకొన్నాళ్ళు తల్లి తండ్రులను సుఖ పెట్టాలనుకున్నాను. కాని మా తల్లి తండ్రులకు వయస్సుమీరింది. మేమంతా ఆలస్యంగా పుట్టాం. నీపెళ్ళి కాకపోతే మిగిలిన వారి సంగతేమిటమ్మా; నీవు సంపాదిస్తుంటే తినటానికి సిగ్గుగా ఉంది. నువ్వు అయినా పెళ్ళిచేసుకుని పిల్లాపాపలతో కలకల లాడుతూ ఉండాలి. ఆలోచించమ్మా!" అన్నారు మానాన్నగారు. నిజమే ? పదిమందిలో పుట్టిన నేను పది మందికి అడ్డుగా ఉండగూడదను కున్నాను. అందుకే పెళ్ళికి ఒప్పుకున్నాను. పెద్దల చేతుల మీదుగా మా పెళ్ళి జరిగిపోయింది. కట్నకానుకలు ఎక్కువ అడగలేదు. దేనికి పెళ్ళిలో పేచీ పెట్టలేదు. "నా అంత అదృష్టవంతులు ఎవరు ఉండరన్నారు" అంతా. నన్ను కాపురానికి తీసుకువెళ్ళారు. అదే ఊరు మూలంగా నాకు కూడా పెద్ద బెంగలేక పోయింది. అత్తవారింటికి వెళ్ళిన మరునాడే ఉద్యోగానికి రాజీనామా ఇవ్వవ లసి వచ్చినది. మా అత్తగారు నేను ఉద్యోగం చెయ్యడానికి ఒప్పుకోలేదు. రాజేష్ కూడా వాళ్ళకి వంతపాడాడు. ఇంట్లో చెయ్యడానికి చేతినిండా పని ఉంది. తినడానికి తిండి ఉంది. డబ్బుకు లోటులేదు. ఇంక ఆడదానికి ఉద్యోగావసరం ఏమిటి ? అందరూ అనేమాట నిజమే అనిపించింది నాకు కూడా.

అందరికి తలలో నాలుకలా మసలు కుంటున్నాను నేను. అందరు ఎంతో సరదాగా ఉంటున్నారు నాతో. మా వాళ్ళుకూడా నా సంసారం చూసి ఎంతగానో సంతోషించారు.

రోజులు గడుస్తున్నాయి. రాను రాను ఇంటిడి పని నా నెత్తిన పడింది. ఒంచిన నడుము ఎత్తకుండా చేసినా తరగడం లేదుపని. తలవంచుకొని చేసుకు పోయే వారిని చూస్తే అందరిలో బద్ధకం పెరుగుతుందన్న మాట నిజమనిపించింది. రాత్రి అయ్యే సరికి చెప్పలేని అలసట. ఒళ్ళంతా నొప్పులు-బాధలు బయలు దేరాయి, అది చూసిన రాజేష్ విస్కుక్కునేవాడు. నన్ను ఓదార్చడా నికి బదులు రాజేష్ అలా చేసేటప్పటికి నా మనస్సు చివుక్కు మనేది. నాలో నేనే కుమిలిపోయేదాన్ని చివరకు నేనే ఓదార్చుకు న్నాను. రోజులు నీరసంగా గడిచిపోతున్నాయి.

పెళ్ళై రెండేళ్ళు అయిన సంతానం లేదని మా అత్తగారు, ఆడబిడ్డలు సాధింపు ప్రారంభించారు.

రాత్రి రాజేష్‌తో నా కష్టసుఖాలు చెప్పుకోవాలనుకునే దాన్ని. కాని నేను గదిలో అడుగు పెట్టేటప్పటికి అతను గాఢ నిద్రలో ఉండేవాడు. మా అత్తగారి పోరుపడలేక నేను ఒకనాడు లేడీ డాక్టరు దగ్గరకు అవిడతో వెళ్ళాను. రాజేష్‌తో సరదాగా వెళ్ళాలని నాకోరిక. కాని ఆ సరదా తీరదని నాకు తెలుసు. నన్ను పరీక్ష చేసిన ఆ డాక్టరు నాలో ఏలోపం లేదని రాజేష్‌ను వచ్చి పరీక్ష చేయించుకోని చెప్పింది. రాజేష్ మా ఆత్తగారి మాట వినలేదు. నామాట అంత కంటే వినిపించుకోలేదు.

కొడుకు మీది కోపమంతా ఆవిడ నామీద చూపించేది.

రాజెష్ సానుభూతికూడా దూరమయిన ఆయిల్లు ఒక నరకంలా అనిపించేది. ఇదంతా నాతల్లి తండ్రులకు తెలిస్తే బాధపడతారు. అందుకే నాలోనేదాచుకున్నాను.

ఒకరోజు రాజేష్ ఇంటికివచ్చి "ఆశా! నాకు ఈవూరు నుంచి ట్రాన్స్ఫర్ అయింది. వెళ్ళిపోదాం" / ''ఎక్కడికి'' నేను చదువుతున్న ఊరికి ఆతడు సంతోషంతో నన్ను దగ్గరకు తీసుకున్నాడు. ఆ వెచ్చని కౌగిలిలో నేను సర్వం మరిచిపోయాను. ఒకసారి నా గుండెలో దాగిఉన్న బాధ అంతా తొలగిపోయినట్లయింది. అతని సంతోషానికి కారణం నాకు అప్పుడు అర్థంకాలేదు ఇప్పుడు తెలిసింది. అత్తింటిచాకిరీ ఆవిడపోరు తప్పుతుందని నాకు మనస్సులో చాలా సంతోషమనిపించింది. అన్నీ సద్దుకుని ఇద్దరు ప్రయాణమయ్యాం. రాజేష్ చదువుకున్న ఊరు అవడంవల్ల అతని సంతోషానికి అవధుల్లేవు.

ఇక్కడకువచ్చి కాపురం పెట్టాం. చిన్న ఇల్లు అద్దెకు తీసుకున్నాం. ఇంట్లో ఎక్కువ సామానులేదు. అయినా నాకు ఎందుకో ఆ ఇల్లు నాది. ఈ సంసారంనాది అనుకోగానె చెప్పలేని సంతృప్తి అనిపించింది. ఆఫీసుపని ఒత్తిడివల్ల రాజేష్ ఇంటికి ఆలస్యంగా వస్తున్నానని చెప్పేవాడు. రాత్రి 10 గం॥ ఒక్కొక్కప్పుడు పదిదాటేదికూడా.

నాకు కాలక్షేపంలేదు. ఉన్న ఆ చిన్న దొడ్డిలోనె రకరకాల పూల చెట్లు పెట్టాను. అవి పెరిగి మొగ్గలేస్తున్నాయి. కాని నాకు ఎందుకో తోచేదికాదు ఆ పూల మొక్కల్లో ఒంటరిగా కూర్చునేదాన్ని. అంత అందమైన ప్రకృతిలో కూడా నేను సరదాగా ఉండలేకపోయాను. రాజేష్ కాంపులకని వెళ్ళి వారమేసి రోజులు ఇంటికి వచ్చేవాడుకాదు.

వంటరితనం నన్ను చలిలా వేధించడం మొదలు పెట్టింది.

ఆ పక్కింట్లో ఒకతను ఉండేవాడు. అతనూ, రాజేష్ స్నేహితులయ్యారు. అతను వచ్చిపోతూ ఉండేవాడు. రాజేష్ లేకపోయినా అతనితో నేను కబుర్లు చెప్పేదాన్ని, అతను చాలా నవ్వించేవాడు.

ఒకరోజు అతను మామూలుగానె రాజేష్ లేనప్పుడు వచ్చి నా పక్కనే ఉన్న కుర్చీలో కూర్చున్నాడు.

"రాజేష్ ఊళ్ళో లేరా?"

"లేరు, కాంపు కెళ్ళారు?"

"రాజేష్ తరచు కాంపుల్లోనె ఉంటున్నాడు. ఊళ్ళో ఉన్నా పాపం అతనికి అసలు తీరికే ఉండదనుకుంటాను. మిమ్మల్ని చూస్తే నా గుండెలు తరుక్కు పోతున్నాయి" అన్నాడు ఎంతో బాధ పడిపోతున్నట్లు.

"ఏదోలెండి? అదే అలవాటు అయింది."

"మీవయసంతా అడవిని కాచిన వెన్నెల్లా వ్యర్థమై పోతోంది." అంటూనె కాళ్ళు జరిపి నా కాళ్ళను తాకించాడు. చేయి జరిపి నా చేతిమీద వెయ్య బోయాడు.

నాకు కోపం పట్టపగ్గాలు లేకుండా వచ్చింది. చెయ్యి ఎత్తి దవడ పగల గొట్టాలను కున్నాను. కాని వారిని కొట్టడం వల్ల మనకు వచ్చే ప్రయోజనం ఏమీ లేదు.

"మీకిష్టమైతే మనిద్దరం పెళ్ళిచేసుకుందాం" అన్నాను ఏంచేస్తాడో చూద్దామని.

"అదేమిటండీ పెళ్ళా! మిమ్మల్నా! మీకు పెళ్ళయింది. పైగా భర్త ఎదురుగా ఉన్నాడు?" అన్నాడు కంగారుపడుతూ.

"మీకు భార్య ఉండేదిగా"

"లేదండీ నాకు పెళ్ళికాలేదు" అన్నాడు నసుగుతూ.

"అయితే మరీమంచిది" అన్నాను బింకంగా.

"అదికాదండీ ఒకసారి పెళ్ళిఅయిన మిమ్మల్ని మళ్ళా పెళ్ళి చేసుకోడం "ఎలాగండి"

"పెళ్ళయిన ఆడదానితో అక్రమసంబంధం పెట్టుకోడానికి అడ్డురానిది పెళ్ళికి ఎందుకు అడ్డు? నీ మనస్సు కనిపెడదామనే అడిగా? యు షటప్ గెట్ అవుట్" అరిచాను.

అతను వెంటనే అక్కడనుంచి జారుకున్నాడు.

"ఛీ; ఛీ; ఏంమనుష్యులో విసుక్కున్నాను, అంతకంటె ఏమిచెయ్యలేక."

ఆ ఒంటరితనం భరించలేకపోయాను.

ఆడది కాస్తచనువిచ్చి మాట్లాడితేచాలు ఇదే అర్థం కన బడుతుందను కుంటాను. మరునాడు పేపర్లో మీ ఆఫీసులో ఖాళీ ఉన్నట్లు పడింది. చూసి మీ కంపెనీకి అప్లై చేసాను. అదృష్ట వశాత్తు ఉద్యోగం దొరికింది. రాజేష్ వద్దన్నా నేను ఉద్యోగం చెయ్యడానికే నిశ్చయించు కున్నాను. అతను రాగానె వద్దన్నాడు. కాని నేను వినలేను. భార్యభర్తల మధ్య పడ్డ అగాధం పూడుకోనే లేదు. మరింత అగాధం ఏర్పడింది. అతను కాస్త ముభావంగా ఉంటున్నాడు.

ఉద్యోగంలో చేరినా నా మనస్సు కుదుట పడలేదు. పైగా బస్సుస్టాపుల్లో గంటల తరబడినిలబడ వలసి వస్తోంది. ఇంట్లో స్కూటర్ ఉంది. అతను జీపుమీదే వెడతాడు, నాకు వాడుకోవ అని సరదా పుట్టింది. పైగా ఆఫీసుకెళ్ళె బాధతప్పుతుంది. మరు నాడు నుంచి నేర్చుకోవడం మొదలు పెట్టాను.

"జయ నువ్వు స్కూటర్ నేర్చుకుని ఏంలాభం. స్కూటర్ మీద ఎక్కడికి వెడతావు?"

"అలా అడుగుతావేం శేఖర్. ఆఫీసుకు వెళ్ళాలనే నేర్చుకుంటున్నాను".

"నువ్వా ఆఫీసుకా?"

"ఏం అందులో తప్పేముంది?"

"నీకు ఏదీ తప్పులేదు. అడ్డగాడిదలా ఊరేగు ఊరంతా? అతనితో వాదించాలని లేదు. భార్యాభర్తలిద్దరు నువ్వెంత అంటే నువ్వెంత అనుకోవడం అసహ్యకరమైనపని కాని ఆ క్షణంలో అతనితో వాదించాలనే పట్టుదల నాలో పెరిగింది.

"ఏం మీమగవారు ఊరేగడం లేదా? మేం ఊరేగుతే తప్పేముంది? మీలాగె ఉద్యోగాలు చేస్తున్నాం. మీలాగె సంపాదిస్తున్నాం."

"ఇంతకీ స్కూటర్ నీదనేగా నీ అలుసు" అన్నాడు కోపంతో అతని గొంతుక రానురాను పెరుగుతోంది. నాడబ్బుతొ కొన్నాను ఆ స్కూటర్. పెళ్ళినాటికి నా సంపాదనంతా నాన్న గారు బ్యాంకిలో వేసిందతా నాకిచ్చారు. ఆడబ్బుతో కొన్నా! అందుకే నాలో అభిమానం పెరిగి ఆవేశంగా మారింది.

"అఫ్‌కోర్సు"

"You shut up" అన్నాడు చెయ్యి ఎత్తిఆగి పోయాడు.

"శేఖర్! నేను ఆమాట అనలేక కాదు. కాని నాలో వివేక ముంది అందుకే ఆమాట నీమీద ప్రయోగించ లేక పోయాను. నువ్వు అలా తిరుగుతున్నా ఈ ఇంటిని అంటి పెట్టుకొని ఉన్నాను. నీలాగె చీము, నెత్తురు నాలో ప్రవహిస్తున్నాయి. నాలో కోరికలు విజృంభిస్తున్నా ఈ దేశంలో పుట్టిన ఆడదానిగా అణచివేసుకుంటు న్నాను. నీపరువును, నీకుటుంబ పరువును నిలబెడుతున్నా. నీవైతే భార్యతో కులుకుతున్నావు. మరీ సంతానంతో ఆనందతో మురిసి పోతున్నావు?" అతని కర్ణభేరి పగిలింది అతని గుండెలయ తప్పింది. నోటమాట రాలేదు.

నా ఎదురుగా నిలబడ లేక గదిలోకి పోయి తలుపు గడియ పెట్టుకున్నాడు. తరువాత ఇంట్లో నుంచి బయటకు వెళ్ళిపోయాడు.

ఆరోజు నేను ఏమి తోచకుండా కుర్చున్నాను. ఇంతలో నువ్వు వచ్చావు? ఇద్దరం హాల్లో కూర్చున్నాం. ఇంట్రవెల్లో చూసాను. అందుకే అతనికి నాతో సంతానం అవసరం లేదు. ఎన్నిసార్లు ఆమాట ఎత్తినా అతను తప్పించుకునే వాడు. ఆ యిద్దరు పుట్టాక ఆపరేషన్ చేయించుకొని ఉంటాడు బహుశా.

"మరి ఎందుకు పెళ్ళిచేసుకున్నట్లు?" అదీ తెలీదు."

మిగిలిన సంగతి నీకు తెలుసు. ఈ సంగతి నీతో చెప్ప కుండా దాచిపెట్టాను. ఈ ఇంట్లోకి వచ్చేసాను.

"ఆశా! ఏమిటిది అంతా"

"అందుకే స్వప్నా! ఆరోజు నేను ఆఫీసుకు వెడుతుంటే ఆవిడ ఎవరో పిల్లను కూర్చోపెట్టుకొని వెడుతోంది. నిజమే నాకు కూడా ఒక తోడు కావాలి. ఆనీడలో చల్లగా జీవితం వెళ్ళిపోవాలనుకున్నాను. అందుకే అనాధ ఆశ్రమం వైపు వెళ్ళాను. ఈ పిల్లను తెచ్చుకున్నాను."

"ఆశా! అంటు స్వప్న కౌగలించుకొంది. ఆనందంతో ఇద్దరికి కళ్లు చెమర్చాయి.

"ఆశా! మరి నీకూతురు బారసాల ఎప్పుడే"

"ఇప్పుడు అవన్ని ఎందుకు కాని నాకు చెయ్యాలని ఉంది. పాపకి బారసాల చేసి పేరు పెడదాం? ఏం పేరు "దీపిక" చాలా బాగుంది.

ఇంతలో ఆ పిల్ల చెయ్యి తీసి తల్లి గుండెల మీద వేసింది ఆశారాణి ఆ పాపను మరింత దగ్గరకు తీసుకుంది.

(కృష్ణా పత్రిక)